ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం

- నగరంలో 33,648 లబ్ధిదారుల భూములు వెరిఫికేషన్
- నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు



నిజామాబాద్‌నాగారం: గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీం) దరఖాస్తులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దరఖాస్తుదారుల భూములను త్వరలో టౌన్‌ప్లానింగ్ అధికారులు వెరిఫికేషన్ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీం) తీసుకొచ్చింది. నాన్ లేఅవుట్ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు రూ. 1000 ఫీజుతో దరఖాస్తులు పెట్టుకోవాలని అవకాశం ఇచ్చింది. దీంతో కేవలం 6నెలల గడువులో 33,648 మంది అనుమతి కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. కానీ ఇట్టి దరఖాస్తులు గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం ఆదేశాలతో స్వయంగా భూములను సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు వెరిఫికేషన్ చేయనున్నారు. నెల రోజుల్లో దరఖాస్తుదారులు ముందుకు వస్తే ఎల్ఆర్ఎస్‌లు రిలీజ్ చేయనున్నారు.

దరఖాస్తుదారులకు మాత్రమే..

నిజామాబాద్ నగరంలో 60 డివిజన్లు ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగంలో ముగ్గురు టీపీవోలు, ముగ్గురు టీపీఎస్‌లున్నారు. వీరిపైన ఇన్‌చార్జి డీసీపీ ఉన్నారు. నగరంలోని నాన్ లేఅవుట్ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు వేలల్లో దరఖాస్తులు వచ్చాయి. వీటిని ఆయా డివిజన్లను బట్టి కేటాయించనున్నారు. రూ.1000 ఫీజు చెల్లించిన వారికి, ఇంటి నిర్మాణానికి పాత డాక్యుమెంట్ వాల్యూ ప్రకారం మున్సిపాలిటీ ఫీజు 14శాతం తగ్గుతుంది. ఒకవేళ రూ. 1000 చెల్లించని నాన్ లే–అవుట్‌లో ప్లాట్లకు కచ్చితంగా పెరిగిన మార్కెట్ వాల్యూ ప్రకారం 14శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే నెల రోజుల్లో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు వెరిఫికేషన్ చేయడంతో పాటు ఎల్ఆర్ఎస్‌లు రిలీజ్ చేయనున్నారు. ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్నా వారు మాత్రమే ముందుకు వస్తే ప్రక్రియ పూర్తి చేస్తామని టౌన్‌ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఎల్ఆర్ఎస్‌లు రిలీజ్ చేయడానికి డీటీసీపీ(డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) అధికారులకు లాగిన్ ఇచ్చినట్లు తెలిసింది.

అర్హులకు న్యాయం జరిగేనా?

నగరంలో ఎల్ఆర్ఎస్ తూట్లు అనే కథనం సాక్షిలో గత నెలలో ప్రచురితమైంది. దీనిపై ఇంటెలిజెన్సు అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా 5మంది లైసెన్సు సర్వేయర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి నకిలీ ఎల్ఆర్ఎస్ రూ. 1000 కట్టినట్లు రశీదులు చూపించి ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో కాసులకు కక్కుర్తి పడిన అధికారులు, సర్వేయర్లు అర్హులైనా ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులకు న్యాయం చేస్తారో లేదో చూడాలి. టౌన్ ప్లానింగ్, లైసెన్సు సర్వేయర్లు రాత్రి సమయంలోనే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, నకిలీ రసీదులపై, సాక్షి కథనాలపై సైతం చర్చించినట్లు తెలిసింది.

17నుంచి ప్రక్రియ ప్రారంభం

ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ముందుకు వస్తేనే వెరిఫికేషన్ చేస్తాం. వాటిని మాత్రమే రిలీజ్ చేయడం జరుగుతుంది. ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలి. ఈ నెల 17నుంచి ప్రక్రియను ప్రారంభిస్తాం. నెల రోజుల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం.

– కరుణాకర్, టీపీవో, నిజామాబాద్

అటెన్షన్ ప్లీజ్..

పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలి



నిజామాబాద్‌అర్బన్: ముబారక్‌నగర్‌లోని శ్రీసాయి వెంచర్‌కు వెళ్లే దారిలో రోడ్డుపైనే నీటి పైపులైన్ లీకేజీ అయింది. రోడ్డుపై నీరు నిలిచి, బురదగా మారింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పైపులైన్ లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ప్రభుదాస్, మున్సిపల్ సానిటరి ఇన్‌స్పెక్టర్

ఫోన్ నంబర్ : 8555062383

క్లుప్తంగా

కామన్ విద్యా విధానం కోసం పోరాడాలి

నిజామాబాద్‌అర్బన్: భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తితో కామన్ విద్యా విధానం కోసం పోరాడాలని పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవిందర్ పేర్కొన్నారు. నగరంలోని గిరిరాజ్ కళాశాలలో గురువారం జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పెరిగిపోతున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఎంతోమంది విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాల్లో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దీంతో దేశంలోని అట్టడుగు వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షల ఉంటుందన్నారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలలో పాల్గొనలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనీల్, నాయకులు సందీప్, కిషన్, రోహిత్, దీక్షిత్, మమత, అఖిలేష్ పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో జాబ్ మేళా



నిజామాబాద్ అర్బన్: నగరంలోని ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో గురువారం కాకతీయ సాండ్‌బాక్స్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా ఎగ్జిక్యూటివ్ స్కిల్ ప్లస్ ట్రైనర్ పోస్టులకు యూజీపీజీ అర్హత గల 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 45 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ జాన్ సుకుమార్, వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో గల రైతువేదికలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సిద్దార్థ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచిప్పలో 15రోజుల పాటు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. 18ఏళ్ల పైబడిన గ్రామస్తులందరు కంటి వెలుగు శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ జగదీష్, కోఆప్షన్ అజీజ్, వీడీసీ అధ్యక్షుడు నవీన్, ప్రతినిధులు శ్రీనివాస్, ముత్యం పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో గురువారం అగ్నిమాపక శాఖ వారోత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆర్డీవో శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ పెరుగుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఫైర్ స్టేషన్ అధికారి మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

నలంద విద్యార్థుల ప్రతిభ

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు గ్రాండ్ ఒలంపియాడ్ ఐఐటీ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపల్ సాగర్ గురువారం తెలిపారు. ఈ నెల 16న హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ–అభ్యాస్ ఐఐటీ అకాడమీ వారు ఘనంగా సన్మానించనున్నట్లు చెప్పారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించింది.

అంబేడ్కర్ చిత్రపటం బహూకరణ



బోధన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గురువారం రెంజల్ మండల కేంద్రంలోని దళిత సంఘాల నాయకులు కెనరా బ్యాంక్ అధికారులకు అంబేడ్కర్ చిత్ర పటాన్ని బహూకరించారు. నాయకులు బాలాజీ, సంతోష్, మహేందర్, నడ్పి గంగాధర్, పోశెట్టిలు పాల్గొన్నారు.

బీసీలపై సీఎం కేసీఆర్ వివక్ష



నగరంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలో బీసీలపై సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నగరంలో గురువారం 'వాడవాడకు ఓబీసీ– ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ రిజర్వేషన్లను 33శాతం నుంచి 23శాతం రిజర్వేషన్ తగ్గించి రాజ్యాధికారానికి దూరం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే చెందిందన్నారు. కార్పొరేషన్‌లో స్వల్ప పదవులు ఇచ్చి బీసీలను వివక్షకు గురిచేశారన్నారు. బీసీల సంక్షేమాన్ని కాగితాల కేటాయింపులకే పరిమితం చేశారని, జనాభాలో 54శాతం ఉన్నా, రెండు శాతం నిధులను కేటాయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో అన్ని విధాలా వివక్షకు గురవుతున్న బీసీ సమాజం ఒక్కసారి ఆలోచన చేయాలని, కేసీఆర్ ప్రభుత్వానికి సరైన సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ సర్కారు వస్తేనే బీసీల బతుకులు బాగుపడతాయన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్, బీజేపీ కార్పొరేటర్ మెట్టు విజయ్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్రీనివాస్, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, వీరేందర్, పట్వేవర్ మారుతి, శ్యాంసుందర్, సర్పంచ్ గంగాధర్, ఆకుల శ్రీను, హరిదాస్ పాల్గొన్నారు .

ప్రగతిశీల ఉద్యమ దివిటీ జార్జిరెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న భూస్వామ్య, నిచ్చెనమెట్ల ఆధిపత్య వ్యవస్థను వ్యతిరేకించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ నిర్మూలనకు జార్జిరెడ్డి ప్రత్యేక కృషి చేశారని, ఆయన ప్రగతిశీల ఉద్యమ దివిటీ అని తెయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత అన్నారు. తెయూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా తెయూలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సరిత మాట్లాడుతూ.. జార్జిరెడ్డి పోరాటాలతో పాటు చదువులోనూ అపారమైన ప్రతిభ కనబరిచి అణుభౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించాడని తెలిపారు. ర్యాలీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, వర్సిటీ కమిటీ అధ్యక్షుడు సంతోష్, నాయకులు దేవిక, సునీల్, శివ సాయి, ఆకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత

'రోజంతా వ్యాపారం' ఆలోచనను విరమించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఓమయ్య

సుభాష్‌నగర్: ప్రభుత్వం 24గంటల పాటు వ్యాపారం చేసుకోవచ్చని విడుదల చేసిన జీవో సరికాదని, ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమల్లో ఉంటేనే ఎక్కడ కూడా వ్యాపార సముదాయాల్లో 8గంటల పని, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, పని గ్యారంటీ చట్టాలు అమలు కావడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ నిర్ణయం సరికాదన్నారు. ఇది ముమ్మాటికి కార్మికుల శ్రమను దోపిడి చేయడమేనని ఆరోపించారు. కార్మికశాఖ అధికారులు చట్టాలు అమలయ్యేలా చూడాల్సి ఉన్నా, పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 43రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్లను తీసుకొచ్చిందని, అందులో భాగమే ఈ జీవో అని భావిస్తున్నామన్నారు. వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు జిల్లా సహాయ కార్యదర్శిహనుమాండ్లు, ఉపాధ్యక్షుడు రాజన్న, సురేష్ పాల్గొన్నారు.

నిధుల గోల్‌మాల్‌పై బాధ్యత వహించాలి

రుద్రూర్: పొతంగల్ విశాల సహకార సంఘంలో నిధుల గోల్‌మాల్‌పై సంఘ కార్యదర్శి, అధ్యక్షుడు బాధ్యత వహించాలని సభ్యులు డిమాండ్ చేశారు. గత నెల నిర్వహించిన మహాజన సభలో ఇన్‌కమ్ ట్యాక్స్, సేల్ ట్యాక్స్ చెల్లింపులు, పీఎఫ్, సభ్యులకు రావాల్సిన రిబేట్‌కు సంబంధించిన నివేదిక సరిగా లేదని సభ్యులు ఆరోపిస్తూ సభను వాయిదా వేశారు. సభ్యుల డిమాండ్ మేరకు గురువారం ప్రత్యేక మహాజన సభ ఏర్పాటు చేశారు. ప్రత్యేక సభలో సైతం కార్యదర్శి పొంతన లేని సమాధానాలు చెప్పడం పట్ల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ రిటర్న్స్ సకాలంలో ఎందుకు ఫైల్ చేయలేదని, సేల్ ట్యాక్స్ చెల్లించినప్పటికి రికవరీకి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. కార్యదర్శి అశ్రద్ధ, పాలకవర్గం అవగాహన రాహిత్యంతో సంఘం భవిష్యత్తు నాశనమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లెక్కలు సరిగా చూపడానికి 13 రోజులు సమయం తీసుకుని మళ్లీ అసంపూర్తి సమాచారంతో మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యుల నుంచి గోల్‌మాల్ జరిగిన నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

పంటను దళారులకు విక్రయించొద్దు



రాంపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

డిచ్‌పల్లి: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించొద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ సూచించారు. మండలంలోని రాంపూర్(డి) గ్రామంలో గురువారం రాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మొదటిసారిగా రాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషితో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,060, బి గ్రేడ్‌కు రూ.2,040 మద్దతు ధర లభిస్తుందన్నారు. సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్, సర్పంచులు పాపాయి తిరుపతి, తేలు గణేష్, సంతోష్ నాయక్, ఉప సర్పంచ్ ఎంకనోల్ల రమేష్, రఘునాథన్ రాము, సొసైటీ సీఈవో నాగరాజు, సిబ్బంది దేశ్‌పెద్ది నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లి గ్రామంలో రాంపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల దాసు, టీఆర్ఎస్ నాయకులు భీరీష్ శెట్టి, క్రాంతి, ఎర్రొల్ల సాయిలు పాల్గొన్నారు.

లారీ, కారు ఢీ.. ఒకరికి గాయాలు

వేల్పూర్: వేల్పూర్ సమీపంలో బుధవారం రాత్రి లారీ, కారు ఢీకొని వేల్పూర్‌కు చెందిన ఏలేటి గంగారెడ్డికి గాయాలైనట్లు ఎస్సై వినయ్‌కుమార్ గురువారం తెలిపారు. ఏలేటి గంగారెడ్డి తన కారులో ఆర్మూర్ నుంచి వేల్పూర్‌కు వెళ్లుండగా మోతె నుంచి ఆర్మూర్ వైపు ఎర్రజొన్నలు తీసుకెళ్తున్న లారీ ఢీకొట్టిందని ఆయన చెప్పారు. కారులో ఉన్న గంగారెడ్డికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు



బోధన్: అపస్మాకర స్థితిలో పడిపోయి నాడీ, శ్వాస పని చేయని స్థితిలో ఉన్న వ్యక్తి సీపీఆర్(కార్డియో పల్మనరీ రెససైటేషన్) చేసి ప్రాణాలు కాపాడవచ్చని రెంజల్ పీహెచ్‌సీ వైద్యులు తెలిపారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో వైద్యులు, సిబ్బంది సీపీఆర్ ప్రక్రియపై ప్రయోగాత్మకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఆర్ ప్రక్రియ పాటించాల్సిన విధానాన్ని వివరించారు.అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ఛాతీపై 30 సార్లు ప్రెషర్స్‌తో పాటు రెండు సార్లు శ్వాస ప్రక్రియ అందించాలన్నారు. ఇలా కనీసం రెండు నిమిషాల్లో 150 ప్రెషర్స్, 10 శ్వాస ప్రక్రియలను అందించి ఎడమ ప్రక్కన పడుకోబెట్టాలని సూచించారు. 108 అంబులెన్స్ వచ్చే వరకు ప్రక్రియ కొనసాగించాలని చెప్పారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, వినయ్ కుమార్, ప్రమోదిత, హెచ్‌ఈవో శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల జయంతి వేడుకలకు తరలిరండి



మాట్లాడుతున్న బహుజన విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు యాట ప్రతాప్

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్‌అర్బన్: బహుజన విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహుజన మహనీయుల జయంతి ఉత్సవాలకు జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు, యువత, పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు యాట ప్రతాప్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో వేడుకలను నిర్వహిస్తామన్నారు. వేడుకల్లో భాగంగా ఉదయం 10గంటలకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్, న్యాయవాదులు అల్గోట్ రవీందర్, బహుజన విద్యావంతుల వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్, ఉదయ్ కుమార్, సాయన్న, గంగాధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ సభ్యులు

ధర్పల్లి: తిరుపతిలో ఈనెల 16, 17, 18 తేదీలలో జరిగే ఏడవ ఐఎఫ్‌టీయూ అఖిల భారత జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ పిలుపునిచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలో గురువారం ఆమె కార్మికులతో కలిసి మహా సభల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పద్మ మాట్లాడుతూ.. కార్మికుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను మోదీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సంఘ ప్రతినిధులు కవిత, రాధ, భారతి, బాలయ్య, కారల్ మార్క్స్ పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర చాత్తద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన టి కేశవ్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఆశ్వాపురం వేణుమాధవ్ గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,200	వెండి (కిలో)	74,250
22 క్యారెట్స్	55,550		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	క్యాప్సికం	40	60
బెండకాయ	40	60	గాజరుగడ్డ	10	20
జీరకాయ	40	60	పచ్చిమిర్చి	35	55
దొండకాయ	15	30	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	50	70	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	25	60	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	25	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– దసరా–(తెలుగు),1.25,7.35
బలగం–తెలుగు–4.30,10.35

స్క్రీన్–2– రుద్రుడు–(తెలుగు),10.30
1.35,7.25
–రావణాసుర–(తెలుగు),4.30,10.25

స్క్రీన్–3– శాకుంతలం –(తెలుగు),10.30
1.25,4.20,7.20,10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– శాకుంతలం–3డీ–(తెలుగు)
–10.00 ,1.05,4.10,7.15,10.20

స్క్రీన్–2 – రుద్రుడు–(తెలుగు),
12.35, 7.00
దసరా –(తెలుగు),3.45,10.10

స్క్రీన్–3– శాకుంతలం–2డీ–(తెలుగు)–11.50,2.55,6.00
రుద్రుడు–తెలుగు–9.05

స్క్రీన్–4– రావణాసుర –(తెలుగు)
–12.30,3.35,6.40,9.45

దేవి	రావణాసుర
నటరాజ్	రుద్రుడు
లలితామహల్	దసరా
విజయ్	శాకుంతలం